క్లుప్తంగా

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు


ఎమ్మెల్యే జోగులుకు కేక్ తినిపించి, ఆనందం వ్యక్తం చేస్తున్న సచివాలయ ఉద్యోగులు

రాజాం: సచివాలయ వ్యవస్థ ఏర్పడి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే కంబాల జోగులు ఇంటి వద్ద ఎమ్మెల్యేతో కలిసి, సచివాలయ ఉద్యోగులు సోమవారం కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి, తమలాంటి ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎప్పటికీ రుణపడి ఉంటామని, ఆయనకు తమ కృతజ్ఞతలని సచివాలయ ఉద్యోగులు తెలిపారు. బాగా పనిచేసి, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. వైఎస్సార్ సీపీ రాజాం టౌన్ కన్వీనర్ పి.శ్రీనివాసరావు, రాజాం టౌన్, రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాల సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యం


విద్యుత్ భద్రత ప్రతిజ్ఞ చేస్తున్న ఏఈ శశిభూషణరావు, సిబ్బంది

రామభద్రపురం: విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యమని విద్యుత్ శాఖ ఏఈ పి.శశిభూషణరావు అన్నారు. సోమవారం స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలో సిబ్బందితో కలిసి విద్యుత్ భద్రత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యుత్ ప్రమాద ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. సిబ్బంది కూడా పని ప్రదేశాల్లో ఎర్త్ రాడ్స్, హెల్మెట్, గ్లాసు, సేఫ్టీ బూట్లు, సేఫ్టీ బెల్టు తదితర భద్రతా పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ ఎం.ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఖండ్యాంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

రేగిడి: మండలంలోని ఖండ్యాం గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైస్ ఎంపీపీలు టంకాల అచ్చెన్నాయుడు, వావిలపల్లి జగన్‌మోహన్‌రావు ఓ ప్రకటనలో సోమవారం వెల్లడించారు. మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ పాల్గొంటారని, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులంతా హాజరు కావాలని వారు కోరారు. అలాగే చాటాయివలస గ్రామంలో ఉదయం 10 గంటలకు జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ప్రారంభిస్తారని సర్పంచ్ కె.గోవిందరావు తెలిపారు.

గణపతి లడ్డూ వేలం

తెర్లాం: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కుమ్మరిపేటలో గణపతి లడ్డూ వేలంపాట సోమవారం నిర్వహించారు. ఇదే గ్రామానికి చెందిన గోలి వెంకటరమణ(రాజు) రూ.25 వేలకు లడ్డూ దక్కించుకున్నారు. అనంతరం గణేశుని విగ్రహ ఊరేగింపు, నిమజ్జనోత్సవం చేపట్టారు.

నేడు చల్లపేటకు డిప్యూటీ సీఎం, జెడ్పీ చైర్మన్

మెంటాడ: మండలంలోని చల్లపేట గ్రామానికి డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొరతో పాటు జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మంగళవారం రానున్నారని ఎంపీడీవో త్రివిక్రమ్ ఓ ప్రకటనలో సోమవారం వెల్లడించారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక సహకార బ్యాంకు ప్రారంభించడంతో పాటు జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

గ్రామసభ

సంతకవిటి: మండలంలోని మందాకురిటి గ్రామంలోని రామమందిరం వద్ద సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఉపాధి హామీ పనుల గుర్తింపు, గ్రామ పంచాయతీ అభివృద్ధికి చేసిన పనులు, చేపట్టాల్సిన పనులపై చర్చించారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.జ్యోతీశ్వరరావు, ఏపీవో మురళి తదితరులు పాల్గొన్నారు.

రేగిడి: మండలంలోని చిన్నశిర్లాం గ్రామంలో సోమవారం గ్రామసభ నిర్వహించి, ఉపాధి హామీ పనుల గుర్తింపుపై చర్చించారు. రైతులకు, వేతనదారులకు ఉపయోగపడేలా పనులు ఉండేలా చూడాలని వైస్ ఎంపీపీ టంకాల అచ్చెన్నాయుడు, ఏపీవో హరనాధరావు కోరారు. సర్పంచ్ టి. ఉమాపాపినాయుడు పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవాలి

రాజాం సిటీ: విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సీపీఎం నేత సీహెచ్ రామ్మూర్తినాయుడు అన్నారు. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ అక్టోబరు 5వ తేదీన విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్ వద్ద చేపట్టే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఇదే విషయమై అవగాహన కల్పిస్తూ రాజాంలో కరపత్రాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో సీపీఎం నేతలు శ్రీనివాసరావు, రాంబాబు, తేజ పాల్గొన్నారు.

మహాత్ముని జీవితం స్ఫూర్తిదాయకం


బొబ్బిలిలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

వాడవాడలా జాతిపిత, మహాత్మాగాంధీ జయంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు బాపూజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం దేశ స్వాతంత్రోద్యమంలో ఆయన పోషించిన పాత్రను వివరించారు. మహాత్ముని జీవితం స్ఫూర్తిదాయకమని, సత్యాన్ని మించిన ఆయుధం లేదని, అహింసకు సాటివచ్చే ఉద్యమం లేదని బలంగా నమ్మిన ఆయన శాంతియుత నిరసనల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన తీరు ప్రపంచానికే ఆదర్శమన్నారు. మనమంతా ఆయన బాటలో నడిచి, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్


తెర్లాం ఎంపీడీవో కార్యాలయంలో జాతిపితకు నివాళులర్పిస్తున్న ఎంపీపీ ఉమాలక్ష్మి, ఎంపీడీవో రామకృష్ణ


రామభద్రపురం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మణరావు, తదితరులు


బాడంగి ఎంపీడీవో కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తున్న ఎంపీపీ గౌరి, జెడ్పీటీసీ రామరావు తదితరులు


రేగిడి: ఎంఆర్‌సీ కార్యాలయం ఆవరణలో నివాళులర్పిస్తున్న వైస్ ఎంపీపీ అచ్చెన్నాయుడు తదితరులు


సంతకవిటిలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ జగన్‌మోహనరావు


రాజాం: మున్సిపల్ కార్యాలయంలో జాతిపితకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు


రాజాం సిటీ: పెనుబాకలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న జెడ్పీటీసీ నర్సింహులు


రాజాం సిటీ: రాజాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గాంధీ జయంతి


వంగర: గాంధీ మహాత్మునికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ ఐజాక్, ఎంపీడీవో శశిభూషణరావు



గాంధీ జయంతి సందర్భంగా రాజాం జీసీఎస్ఆర్ కళాశాలలో నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో విజేతకు బహుమతి అందజేస్తున్న ప్రిన్సిపాల్ రవీంద్ర, ఎన్ఎస్ఎస్ పీఓలు శ్రీనివాసరావు, విశ్వనాథం


వంగర: అరసాడలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- 'గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు


తెర్లాం: నందబలగలో ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పాలనను వివరిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

తెర్లాం: రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. మండలంలోని నందబలగ గ్రామంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చిన చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతీ ఇంటికి మేలు జరిగేలా పథకాలు రూపొందించి, అమలు చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. గతంలో టీడీపీ హయాంలో ఆ పార్టీ నేతలు, జన్మభూమి కమిటీలు సూచించిన వారికే పథకాలు దక్కేవన్నారు. ఇప్పుడు అలా కాదని, అర్హులై ఉంటే చాలని, పథకాలు అందిస్తున్నారన్నారు. ప్రధానంగా రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు, పథకాలు వస్తున్నాయన్నారు. ఆయా వ్యవస్థల సేవలకు దేశ వ్యాప్తంగా మంచి పేరుందన్నారు. ఇదే సంక్షేమ పాలన కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లోనూ ఇదే ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, సీఎం జగనన్నను మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జి.పైడితల్లి, బొబ్బిలి, తెర్లాం ఎంపీపీల ప్రతినిధులు ఎస్.వేణుగోపాలనాయుడు, ఎన్.బాబ్జీరావు, వైస్ ఎంపీపీ సీహెచ్ సత్యనారాయణ, బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ బి.శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు టి.సత్యంనాయుడు, ఎంపీడీవో ఎస్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

- జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామారావు


రాజాం సిటీ: పెనుబాకలో వీఏఏలు చేస్తున్న ఈ-క్రాప్ నమోదును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి రామారావు

రామభద్రపురం: వ్యవసాయ రంగానికి, రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం తొలి ప్రాధాన్యమిస్తోందని జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామారావు అన్నారు. మండలంలోని కొడంకెంగువ గ్రామ రైతు భరోసా కేంద్రాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి, సిబ్బంది పనితీరు, రికార్డులను పరిశీలించారు. అనంతరం రైతుల పంటకు సంబంధించి, ఈ-క్రాప్ నమోదు, ఈకేవైసీ నమోదులపై ఏవో వెంకటయ్యను ఆరాతీశారు. జేడీ మాట్లాడుతూ విత్తనాల దగ్గర నుంచి పంట కొనుగోలు వరకు రైతుకు అవసరమైన అన్ని సేవలను ఆర్‌బీకేల ద్వారా ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో అన్నదాతలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఈ-క్రాప్ నమోదు కార్యక్రమం తీసుకువచ్చిందన్నారు. రైతులంతా తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని కోరారు. దీనివల్ల పంట నష్టపరిహారం ఇవ్వడం, పంటకు గిట్టుబాటు ధర కల్పించడం, బ్యాంకు రుణాల మంజూరు, ఎరువులు, పురుగుమందుల సరఫరా, వైఎస్సార్ యంత్ర పరికరాలు ఇవ్వడం, పెటుబడి సాయం మంజూరు సులభతరమవుతాయన్నారు. ఈ నెల 10వ తేదీ ఈ-క్రాప్ నమోదుకు ఆఖరు గడువు అని, ప్రతీ రైతు ఈ-క్రాప్ నమోదు, ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. ఆయా పనులను ఏవోలు, వీఏఏలు, వీహెచ్‌లంతా వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ ఎం. శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

90 శాతం ఈ-క్రాప్ నమోదు..

తెర్లాం: మండలంలోని కుమ్మరిపేటలో ఈ-క్రాప్ నమోదు ప్రక్రియను వ్యవసాయ శాఖ జేడీ వి.టి.రామారావు సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఈ-క్రాప్ నమోదు చేసుకోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, వీఏఏలు పొలాలకు వచ్చినప్పుడు రైతులు తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ-క్రాప్ నమోదును సకాలంలో పూర్తి చేయాలని వీఏఏలకు ఆదేశించారు. తెర్లాం మండలంలోని 33 గ్రామ పంచాయతీల్లో 20, 260 ఎకరాల్లో ఈ-క్రాప్ నమోదు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 90 శాతం ఈ-క్రాప్ నమోదు పూర్తయిందన్నారు. మిగిలిన 10 శాతం ఈ-క్రాప్ నమోదును వారం రోజుల్లో పూర్తికి చర్యలు తీసుకుంటున్నామని వీఏఏలు తెలిపారు. కార్యక్రమంలో బొబ్బిలి ఏడీఏ శ్యామ్ సుందర్, మండల వ్యవసాయాధికారి జి.సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈకేవైసీ వేగవంతం..

రాజాం సిటీ: ఈ-క్రాప్ నమోదు పూర్తి చేసుకున్న రైతులు ఈకేవైసీ చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి రామారావు సూచించారు. సోమవారం మండలంలోని పెనుబాక గ్రామంలో చేపడుతున్న ఈ-క్రాప్ నమోదు ప్రక్రియను పరిశీలించిన ఆయన రైతుల పొలాల వద్దకు వెళ్లి, ఈ-క్రాప్ నమోదు చేయాలని, అలాగే ఈకేవైసీని వేగవంతం చేయాలని వీఏఏలకు సూచించారు. కార్యక్రమంలో ఏవో ఎం.రేణుకాసాయి తదితరులు పాల్గొన్నారు.

బాడంగి: మండలంలోని గొల్లాది గ్రామంలో సోమవారం పర్యటించిన జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామారావు రైతులతో కాసేపు మాట్లాడారు. పండిస్తున్న పంటలకు సంబంధించి, ఈ-క్రాప్ నమోదు, ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు.

సూక్ష్మసేద్యంతో అధిక దిగుబడులు

- ఏపీఎంఐపీ పీడీ పి.ఎన్.లక్ష్మీనారాయణ


నాయుడువలసలో బిందుసేద్యం పరికరాలను పరిశీలిస్తున్న ఏపీఎంఐపీ పీడీ లక్ష్మీనారాయణ

రామభద్రపురం: సూక్ష్మసేద్యంతో అధిక దిగబడులు సాధించవచ్చని ఏపీఎంఐపీ పీడీ పి.ఎన్. లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని నాయుడువలస, మర్రివలస గ్రామ రైతు భరోసా కేంద్రాల పరిధిలోని పలువురు రైతులు వారి ఉద్యాన సాగులో ఏర్పాటు చేసిన బిందుసేద్యం పరికరాలను ఆయన పరిశీలించారు. అనంతరం బిందుసేద్యం, తుంపరసేద్యం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేలా అన్నిరకాలుగా ప్రోత్సాహం అందిస్తోందన్నారు. చిన్న, సన్నకారు(5 ఎకరాలలోపు భూమి ఉన్న) రైతులకు ప్రభుత్వం బిందుసేద్యం పరికరాలను 90 శాతం, తుంపరసేద్యం పరికరాలను 55 శాతం రాయితీపై అందజేస్తోందన్నారు. 5 ఎకరాలు పైబడి ఉన్న రైతులకు 50 శాతం రాయితీపై బిందుసేద్యం పరికరాలు, 45 శాతం రాయితీపై తుంపరసేద్యం పరికరాలను అందిస్తోందన్నారు. జిల్లాలో ఈ ఏడాది 90 యూనిట్లు మంజూరు చేశామన్నారు. ఆసక్తి ఉన్న రైతులు తమకు దగ్గరలోని ఆర్‌బీకేలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల ఉద్యానశాఖాధికారి మోహనకృష్ణ, వీహెచ్, వీఏఏలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

బాడంగి: మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో వైఎస్సార్ సీపీ కార్యకర్త సవరాల రామకృష్ణ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు సోమవారం ఆ గ్రామానికి వెళ్లి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం తరఫున అందించే బీమా నగదు అందేలా చూస్తామని, పార్టీ పరంగా అన్నివిధాలా అండగా ఉంటామని హామీఇచ్చారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ పి.రామారావు తదితరులు ఉన్నారు.

జెడ్పీ వైస్ చైర్మన్ పరామర్శ..

సంతకవిటి: మండలంలోని మోదుగులపేటకు చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నేత లావేటి గురివినాయుడు ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్‌మోహన్‌రావు సోమవారం ఆ గ్రామం వెళ్లి, బాధిత కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. అనంతరం ఆయన మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత జరిగిన సంతాప సభలో గురివినాయుడు చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'పై అవగాహన కల్పించండి


మాట్లాడుతున్న ఎంపీడీవో రామకృష్ణ


తెర్లాం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించండి అని ఎంపీడీవో శంబంగి రామకృష్ణ సూచించారు. మండలంలోని చీకటిపేట గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇదే విషయమై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో చీకటిపేట, పూనువలస, వి.చిన్నయ్యపేట గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో సోమవారం సమావేశమైన ఆయన కార్యక్రమానికి రోగులంతా వచ్చి, వైద్యసేవలు పొందేలా చూడాలని, కార్యక్రమం ఏర్పాటు చేసే ముందు రోజు ప్రజలందరికీ తెలిసేలా దండోరా వేయించాలని ఎంపీడీవో తెలిపారు.

చెత్తసేకరణ బుట్టల పంపిణీ


చెత్తసేకరణ బుట్టలు పంపిణీ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ జగన్‌మోహన్‌రావు, ఎంపీడీవో రవికుమార్

సంతకవిటి: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పలు గ్రామ పంచాయతీల కార్యదర్శులకు ప్రభుత్వం పంపిణీ చేసిన చెత్తసేకరణ బుట్టలను జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్‌మోహన్‌రావు, ఎంపీడీవో జి.వి.రవికుమార్ సోమవారం అందజేశారు. గ్రామాల్లోని ఇంటింటికీ వీటిని అందజేసి, తడిచెత్త, పొడిచెత్త వేర్వేరుగా ఈ బుట్టలలో వేసి, గ్రీన్ అంబాసిడర్లకు అందించేలా చూడాలని, తద్వారా పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలని వారు తెలిపారు. కార్యక్రమంలో సిరిపురం సర్పంచ్ డి.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం


పరిసరాల పరిశుభ్రతపై అవగాహన సీనియర్ సివిల్ జడ్జి బాబు

రాజాం సిటీ: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యమని, ప్రతిఒక్కరూ తమకు దగ్గరలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని రాజాం సీనియర్ సివిల్ జడ్జి ఎం.బాబు అన్నారు. స్వచ్ఛభారత్ దివస్ సందర్భంగా స్థానిక కోర్టు ఆవరణలో శ్రమదానం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. జడ్జి స్వయంగా చీపురుపట్టి పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అనేది అందరి బాధ్యత అని, మనం పని చేసే ప్రదేశం, ఇల్లు, పరిసరాలు అన్నీ శుభ్రంగా ఉంటేనే అందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారం వేయవద్దని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి పి.ఎస్.వి.బి. కృష్ణసాయితేజ తదితరులు పాల్గొన్నారు.

జగన్నాథవలసలో 'పొలంబడి'


వరిలో చీడపీడల నివారణపై అవగాహన కల్పిస్తున్న ఏవో కన్నబాబు

వంగర: మండలంలోని జగన్నాథవలస గ్రామంలో డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఏవో తట్టికోట కన్నబాబు వరి పంటలో ఆశించే తెగుళ్లు, పంటకు పట్టే చీడపీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.